Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, ఆగస్టు 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ముంబైలో స్తంభించిన రైలు, రోడ్డు, విమాన సర్వీసులు



ముంబై: ముంబై వరుసగా రెండో రోజూ తడిసిముద్దయింది. మంగళవారం రికార్డు స్థాయిలో 30 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలకు సంబంధించిన వివిధ ఘటనల్లో మొత్తం పది మంది ప్రాణాలు కోల్పోయారు. మిత్తి నదికి వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కుండపోత వానల కారణంగా రోడ్డు, రైలు, విమాన సర్వీసులపైనా ప్రభావం తీవ్రంగా పడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధులు నదులను తలపించాయి. వాహనదారులు, ప్రయాణికులు నడుముల్లోతు వరదలోనే ముందుకు సాగాల్సి వచ్చింది.

# రాజ్యాంగ పరిరక్షకులు, వ్యతిరేకుల మధ్య ఎన్నిక

**తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి**

**సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి .. ఆత్మప్రబోధనానుసారం ఓటేయాలని పిలుపు**

**పీవీ నరసింహారావు తరువాత తెలంగాణ వ్యక్తికి మరో ఉన్నత హోదా అని వెల్లడి**



హైదరాబాద్: ఉప రాష్ట్రపతి ఎన్నికను రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతిరేకులకు మధ్య జరుగుతున్న ఎన్నికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలనుకుంటున్న వారికి, ఏ పార్టీతో సంబంధం లేకుండా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిన తెలంగాణ రైతు బిడ్డ, న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలన్నీ సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవ ప్రతిష్టలను పెంచిందన్నారు. ఎన్నికల కమిషన్‌ను కూడా దుర్వినియోగం చేసి, బతికున్న ఓటర్లను చనిపోయినట్లు, లేని ఓటర్లను ఉన్నవారిగా చూపిస్తూ.. ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్న ఎన్డీయే ఒక పక్కన, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని

(మిగతా 2వ పేజీలో)





# పీసీ ఘోష్ నివేదిక నిలిపేయండి

## కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ఏకపక్షం, చట్టవిరుద్ధం

**బీఆర్ఎస్ సర్కార్‌ను ముద్దాయిగా చూపే ప్రయత్నం**

**నివేదిక కాపీ మాకివ్వమంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు**

**ఆ కమిషన్‌కు విచారణార్హత లేదు.. నివేదికను కొట్టివేయాలి**

**మాకు నోటీసులివ్వకుండా ఆదేశాలు జారీ చేయండి**

**వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన మాజీ సీఎం, మాజీ మంత్రి**

**నేడో రేపో సింగిల్ జడ్జి విచారణ చేపట్టే చాన్స్**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ నివేదికను నిలిపివేయాలని కోరు తూ బీఆర్ఎస్ అధినేత కే సీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. నివేదిక నేపథ్యంలో తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కోరు తూ కేసీఆర్‌తో పాటు మాజీమంత్రి హరీశ్‌రావు మంగళ వారం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం%-%1952 ప్రకారం ప్రభుత్వం తమకు నోటీసులు జారీ చేయకుండా ఆదేశాలివ్వాలని ఉన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు విచారణార్హత లేదని, నివేదికను కొట్టివేయాలని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ కార్యదర్శి, కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ ఘోష్‌ను ప్రతివాదులుగా చేర్చారు.

**కాపీ ఇవ్వకుండా పదేపదే ఆరోపణలు**

'నివేదిక కాపీని మాకు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 8న లేఖ రాసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. నివేదిక మా పరువుకు నష్టం కలిగించేలా ఉందని ఈ నెల 4న మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించిన విషయాల ద్వారా

(మిగతా 2వ పేజీలో)



## విద్యుదాఘాతంతో నలుగురి మృతి

పాతబస్తీలో వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఇద్దరు..

అంబర్‌పేటలో గణేశ్ మండపం ఏర్పాటు చేస్తుండగా ఒకరు..

కామారెడ్డి జిల్లాలో విగ్రహాన్ని తరలిస్తుండగా మరొకరు..



## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

## ఎన్డీఏ అభ్యర్థికి సపోర్ట్ చేయండి..

ప్రతిపక్షలకు ప్రధాని విజ్ఞప్తి




# శాఖల సమన్వయ లోపంతోనే సమస్యలు

**రాష్ట్ర ప్రభుత్వ తీరుపై హైకోర్టు అసహనం**

**సర్కార్‌లోని ఒక్కోశాఖ ఒక్కోలా వ్యవహరిస్తే ఎలా?**


**దశాబ్దాలుగా భూ సమస్యలు తేలకుండా కోర్టు సమయం వృథా**

**అధికారులపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఆగ్రహం**



హైదరాబాద్: రాష్ట్రంలో రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారుల సమన్వయ లోపంతోనే సమస్యలు వస్తున్నాయని.. వందల పిటిషన్లు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండటానికి వారే కారణమని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వంలోని ఒక్కో శాఖ ఒక్కోలా వ్యవహరిస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాకు సంబంధించిన పిటిషన్లన్నింటినీ అనుమతించి.. అవసరమైతే భూ సేకరణ చేసుకోమని సర్కార్‌కు ఆదేశాలు జారీ చేస్తేనే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. 'రెవెన్యూ అధికారులు పట్టాదార్ పాసుపుస్తకాలిస్తూ ఉంటారు.. ము న్సిపల్ అధికారులు నిర్మాణాలకు అనుమతిస్తారు.. నీటిపారుదల అధికారులేమో నీటి ప్రవాహ మార్గమని, ఎఫ్‌టీఎల్ అని, బఫర్‌జోన్ అని

(మిగతా 2వ పేజీలో)



# గోదావరి ఉగ్రరూపం!

**భద్రాచలం వద్ద గంటగంటకూ పెరుగుతున్న ఉధృతి**

**మరో 24 గంటల్లో తొలి ప్రమాద హెచ్చరిక జారీ!**

**కాళేశ్వరం లింక్-2, 4 ద్వారా పంపింగ్ ప్రారంభం**

**మల్లన్న, కొండపోచమ్మ సాగర్‌లకు చేరిన గోదావరి జలాలు**

హైదరాబాద్: గోదావరి ఉగ్రరూపం దాల్చింది. రాష్ట్రంలోని సింగూరు నుంచి ఏపీలోని ధవళేశ్వరం బరాజ్ వరకు పరీవాహకంలోని అన్ని ప్రాజెక్టులకు వరద ఉధృతి పెరుగుతోంది. మంగళవారం రాత్రి 7 గంటలకి భద్రాచలం వద్ద 6.87 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో నీటిమట్టం 36.5 అడుగులకు చేరుకుంది. ప్రవాహం 9.32 లక్షల క్యూసెక్కులు, నీటి మట్టం 43 అడుగులకు చేరితే తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. పెన్‌గంగా, ఎగువ గోదావరి, ప్రాణహిత, ఇంద్రావతి నదుల్లో ఉధృతి పెరుగుతుండటంతో మరో 24 గంటల్లో తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. మంజీరపై ఉన్న

(మిగతా 2వ పేజీలో)

# ప్రజల నడ్డి విరిచే పన్నులు ఎత్తివేయాలి

**పెట్రోల్, డీజిల్, ఎల్పీజీపై పన్నులు తగ్గించి, సెస్సు రద్దు చేయాలి**

**జీఎస్టీ కౌన్సిల్ సమావేశ నేపథ్యంలో ప్రధాని మోదీకి కేటీఆర్ లేఖ**



హైదరాబాద్: వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్లాబ్‌లో రద్దు లేదా మార్పు ద్వారా ప్రజలకు నిజమైన దీపావళి అందిస్తామని ప్రచారం చేసుకుంటున్న ప్రధాని నరేంద్రమోదీకి చిత్తశుద్ధి ఉంటే పెట్రో ్యఉత్పత్తుల ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగే

(మిగతా 2వ పేజీలో)

# రాజ్యాంగ పరిరక్షకులు, వ్యతిరేకుల మధ్య ఎన్నిక

కొనసాగించే, రాజ్యాంగబద్ధ సంస్థలను పరిరక్షించే ఇండియా కూటమి మరోవైపు ఉన్నాయని అన్నారు, ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించిన తరువాత రేవంత్‌రెడ్డి తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు.



### మనమంతా ఏకం కావాలి

ఇండియా కూటమి రాజకీయ పార్టీలకు అతీతంగా, వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపికచేసిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ‘దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన, ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన పీవీ నరసింహారావు తరువాత తెలంగాణకు చెందిన వ్యక్తి రెండో అత్యున్నత పదవికి పోటీకి ప్రకటించడం మనందరికీ గర్వకారణం. తెలుగు ప్రజలుగా రాజకీయాలకు అతీతంగా ఆత్మప్రబోధనానుసారం ఓటు వేయాలి. ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరిది. మొత్తం 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులం ఒకతాటిపైకి వచ్చి మద్దతు ప్రకటించాలని కోరుతున్నా. టీడీపీ, బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, ఎంఐఎం, జనసేన పార్టీల నాయకులు చంద్రబాబు, కె.చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, పవన్ కళ్యాణ్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా. బీజేపీ పార్లమెంట్ సభ్యులను, ఉభయ కమ్యూనిస్టు పార్టీలను కూడా కోరుతున్నా. రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది’అని రేవంత్ చెప్పారు.

### తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీకాదు

‘1991లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. కాంగ్రెస్, టీడీపీ సిద్ధాంతపరంగా పూర్తి వైరుధ్యం ఉన్నప్పటికీ ఎన్టీఆర్ ఆరోజు పీవీపై పోటీ పెట్టకుండా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు. ఈరోజు ఒక తెలుగు వ్యక్తి ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం, ఆ తరువాత రాష్ట్రపతిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి’అని రేవంత్‌రెడ్డి చెప్పారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా మీరు ఉభయ రాష్ట్రాల్లోని పార్టీ నాయకులను వ్యక్తిగతంగా కలుస్తారా? అని అడిగిన ప్రశ్నకు సీఎం స్పందిస్తూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతునివ్వా లని బహిరంగంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా అని బదులిచ్చారు. బీఆర్ఎస్‌ను ఎలా మద్దతు అడుగుతారని ప్రశ్నించగా.. ‘జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాదు. పార్టీ సభ్య త్వం లేదు. కాంగ్రెస్ ఎంపిక చేయలేదు. ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి‘అని అన్నారు. ఇది తమిళ, తెలుగు రాష్ట్రాల మధ్య పోటీ కాదని వ్యాఖ్యానించారు. ఓబీసీ బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని డిమాండ్ చేసిన మీరు.. ఇప్పుడు ఓబీసీ వ్యక్తిని ఎన్డీయే నిలబెడితే ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్న ప్రశ్నకు సీఎం స్పందిస్తూ ‘జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బలహీన వర్గాలకు బలమైన గొంతుక. రాష్ట్రపతి వద్దనున్న బీసీల రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటున్న ఎన్డీయే అభ్యర్థి, బలహీనవర్గాల వ్యక్తా.? బలహీనవర్గాలకు అండగా నిలబడాల్సిన వ్యక్తా’అని సీఎం ఎదురు ప్రశ్నించారు.

# పీసీ ఘోష్ నివేదిక నిలిపేయండి

తెలుస్తోంది. మమ్మల్ని ముద్దాయిలుగా చిత్రీకరిస్తూ, కాపీని ఇవ్వకుండా.. పదేపదే మీడియా ముందు మా ప్రతిష్టను దిగజార్చేలా మంత్రులు ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వాన్ని, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న నన్ను ఎటువంటి సమర్థనీయమైన ఆధారం లేకుండా అప్రతిష్టపాలు చేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రతివాదులు జీవో 6ను జారీ చేశారు.

### నిబంధనల మేరకే బరాజ్‌లు.. అన్నీ పరిశీలించాకే కేంద్రం అనుమతులు

ఏడు జిల్లాలకు తాగు, సాగునీటిని అందించడానికి 160 టీఎంసీల గోదావరి నీటిని వినియోగించి కాళేశ్వరం ఎత్తిపో తలు పథకానికి నిబంధనల మేరకు రూపకల్పన చేసి నిర్మించాం. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడంతో బరాజ్ నిర్మాణాన్ని మరో చోటికి మార్చాలనే నిర్ణయం సహా ప్రతి అంశంపై కేబినెట్ ఆమోదం తర్వాతే చర్యలు చేపట్టాం. 13 జిల్లాలకు నీరందించేలా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వద్ద బరాజ్‌లకు ప్రతిపాదనల నుంచి నిర్మాణం వరకు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్రం అనుమతి మంజూరు చేసింది’ అని కేసీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

### దురుద్దేశపూరితంగానే కమిషన్

‘ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటి నుంచే కాంగ్రెస్ కాళేశ్వరాన్ని అప్రతిష్టపాలు చేస్తూ వస్తోంది. అధిక వర్షపాతంతో మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్ కుంగడం దురదృష్టకరం. దీనికి బరాజ్ రూపకల్పన, ఇంజనీరింగ్‌తో సంబంధం లేదు. అయినా బీఆర్ఎస్ సర్కార్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం ప్రారంభించింది. చట్ట విరుద్ధంగా, ఏకపక్షంగా, దురుద్దేశపూరితంగా న్యాయవిచారణ కమిషన్ నియమించింది. అయినా ప్రజాజీవితంలో సమగ్రత, నిజాయితీకి కట్టుబడి ఉన్నందున కమిషన్ ముందు హాజరయ్యాం. నివేదిక పూర్తయిన తర్వాత మాకు ఇవ్వకుండా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో మీడియాకు విడుదల చేసింది. దీన్ని పరిశీలిస్తే.. నివేదిక ఏకపక్షమని వెల్లడవుతోంది. విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలనే కాకుండా, చట్టబద్ధత, ప్రాథమిక సూత్రాలను కమిషన్ ఉల్లంఘించింది.

### ఎన్నికల్లో లబ్ధి కోసం..

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికి మంత్రులు మా ప్రతిష్టను కించపరిచేలా మీడియా ద్వారా దాడి ప్రారంభించారు. ‘పరిపాలనా అనుమతుల నుంచి నిర్మా ణం వరకు అక్రమాలు జరిగాయి.. అవకతవకలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వారే బాధ్యులు.. ఇది ప్రభుత్వ నిర్ణయం కాదు, వ్యక్తుల నిర్ణయం.. నాటి సీఎం సూచన మేరకే బరాజ్ స్థలాలు ఎంపిక చేశారు.. నిపుణుల కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోలేదు.. రూ.259 కోట్ల పరిపాలనా ఆమోదాన్ని కేబినెట్ ముందుంచలేదు.. సీఎం, హరీశ్ ఆదేశాల మేరకే జారీ చేశారు.. ఖజానాపై అదనపు భారం పడింది..’ లాంటి వాక్యాలను నివేదికలో పేర్కొనడం పరిశీలిస్తే.. కమిషన్ కావాలనే మాకు వ్యతిరేకంగా విచారణ సాగించినట్లు తేటతెల్లం అవుతోంది. మాతో పాటు నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను బాధ్యుడిగా పేర్కొనడం హాస్యాస్పదం. నివేదికను పరిశీలిస్తే.. పిటిషనర్లపై తప్పుడు భావనతో, ముందస్తు ప్రణాళికతో కమిషన్ విచారణ జరిపినట్లు తెలుస్తోంది. విచారణకు హాజరైన నాటి మంత్రుల వాదనను కనీసం పరిగణనలోకి తీసుకోలేదు. ఏకపక్ష నివేదికను రద్దు చేయాలి..’అని పిటిషన్లలో కేసీఆర్, హరీశ్ కోరారు.

# విద్యుదాఘాతంతో నలుగురి మృతి

### పాతబస్తీలో వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా ఇద్దరు..
### అంబర్‌పేటలో గణేశ్ మండపం ఏర్పాటు చేస్తుండగా ఒకరు..
### కామారెడ్డి జిల్లాలో విగ్రహాన్ని తరలిస్తుండగా మరొకరు..

చాంద్రాయణగుట్ట/అంబర్‌పేట/మాచారెడ్డి: వినాయక చవితి ఏర్పాట్లలో ఉండగా...వేర్వేరు చోట్ల జరిగిన విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. రామాంతపూర్‌లో శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుదాఘాతంతో ఐదుగురి మృతి చెందిన ఘటన మరవకముందే మరో నలుగురు మృత్యువాత పడ్డారు. పాతబస్తీలోని పురానాపూల్ చంద్రికాపురం బైరూపియా గల్లీకి చెందిన అఖిల్ గణనాథుడిని ప్రతిష్ఠించడానికి 15 మంది స్నేహితులతో కలిసి విగ్రహాన్ని తెచ్చేందుకు సోమవారం రాత్రి జల్‌పల్లి సమీపంలోని లక్ష్మీగూడకు వెళ్లారు. 22 అడుగుల ఎత్తు ఉన్న విగ్రహాన్ని కొనుగోలు చేసి..తక్కువ ఎత్తులో ఉండే ట్రాలీలో పెట్టి ట్రాక్టర్‌పై తీసుకొస్తున్నాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బండ్లగూడలోని రాయల్ సీ హోటల్ ఎదురుగా వచ్చిన సమయంలో రోడ్డుకు అడ్డంగా వెళుతున్న 33 కేవీ హై ఓల్టేజీ విద్యుత్ తీగలు వినాయక విగ్రహ కిరీటానికి తాకాయి. దీంతో కరెంట్ షాక్ తగిలి ట్రాక్టర్ డ్రైవర్ రత్లావత్ ధోని(19), వికాస్ ఠాకూర్(21), అఖిల్‌లకు గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సంతోశ్‌నగర్‌లోని ఒవైసీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ధోని, వికాస్ మృతి చెందారు. అఖిల్ పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నాగులపల్లి తండాకు చెందిన డ్రైవర్ ధోనికి మూడు నెలల క్రితమే దగ్గరి బంధువుల అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ జరిగింది. ఈ నవంబర్‌లో వివాహం జరగాల్సి ఉండగానే ఇంతలోనే విషాదం చోటుచేసుకుంది.

### స్నేహితులతో కలిసి ఏర్పాట్లలో ఉండగా...

హనుమకొండకు చెందిన నందబోయిన రాజు తన కుటుంబంతో కలిసి బాగ్‌అంబర్‌పేట రెడ్‌బిల్డింగ్ సమీపంలో నివసిస్తున్నాడు. ఇతని కుమారుడు రామ్‌చరణ్ తేజ(18) కొన్నేళ్లుగా స్నేహితులతో కలిసి గణేశ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నాడు. సోమవారం కామాక్షి అపార్ట్‌మెంట్ ఎదుట గణేశ్ మండపానికి స్నేహితులతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు. రామ్‌చరణ్ మండపంపైకి ఎక్కి పెద్ద కర్రలు సర్దుతుండగా ఒక కర్ర.. పైనుంచి వెళుతున్న హైటెన్షన్ వైర్లకు తగిలింది. దీంతో అప్పటికే పచ్చిగా ఉన్న కర్రకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి రామ్‌చరణ్ తేజ ఒక్కసారిగా కిందపడిపోయాడు. గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. పుట్టిన రోజే...: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గోపాల్‌నగర్‌కు చెందిన 15 మంది యువకులు గణేశ్ విగ్రహం కోసం నిజామాబాద్ జిల్లా పెర్కిట్‌కు వెళ్లారు. అక్కడి నుంచి ట్రాక్టర్‌లో విగ్రహాన్ని తరలిస్తుండగా పాల్వంచ మండలం ఆరెపల్లి స్టేజీ వద్ద ప్రధాన రహదారిపై 11 కేవీ విద్యుత్ తీగలకు విగ్రహానికి సపోర్టుగా కట్టిన ఇనుపరాడ్లు తగిలాయి. దీంతో అక్కడే ఉన్న కొమ్ము లక్ష్మీనారాయణ(19) కరెంట్‌షాక్‌తో మృతి చెందాడు. మరో యువకుడు సాయి స్పృహ కోల్పోయాడు. వెంటనే అతన్ని కామారెడ్డి ఆస్పత్రికి తరలించారు. మృతుడు లక్ష్మీనారాయణది మంగళవారమే పుట్టిన రోజు. విగ్రహంతో ఇంటికి చేరిన తర్వాత కేక్ కట్ చేసి ఆనందంగా గడపాలని స్నేహితులు అనుకున్నారు. అంతలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

### విద్యుత్ వైర్లు తగలలేదు: సీఎండీ

సంఘటన స్థలాన్ని టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. 33కేవీ విద్యుత్ లైన్లు తెగడం గానీ, వేలాడటం గానీ జరగలేదని, ఇందులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం లేదన్నారు. హైఓల్టేజీ లైన్‌కు రెండు అడుగుల దూరం ఉన్నా, ఇండక్షన్ స్పార్క్ (ప్రేరణ జ్వాల) వస్తుందని, ఆ స్పార్క్ కారణంగానే యువకులు భయపడి కిందకు దూకి ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. డ్రైవర్ కిందకు దూకే క్రమంలో టైర్ కింద పడ్డాడని, మరో యువకుడు డివైడర్ వైపు దూకి చనిపోయాడని చెప్పారు. వర్షాకాలంలో విద్యుత్ లైన్లకు ఐదు అడుగుల దూరంగా ఉండాలని సీఎండీ సూచించారు.

# గోదావరి ఉగ్రరూపం!

సింగూరు ప్రాజెక్టుకి 37,499 క్యూసెక్కుల వరద వస్తుండగా, 19.39 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 43,1501 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 80వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 17.8 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 88వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీరామ్‌సాగర్ నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, 2.75 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 72.99 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 39 గేట్లను పైకెత్తి 3.75 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఎల్లంపల్లి నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా 3.74లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో 16.06 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 3.74 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన సుందిళ్ల బరాజ్‌కి 2.63 లక్షలు, అన్నారం బరాజ్‌కి 1.21 లక్షలు, మేడిగడ్డ బరాజ్‌కి 6.65 లక్షల క్యూసెక్కులతోపాటు సమ్మక్కబరాజ్‌కి 7.65 లక్షలు, సీతమ్మసాగర్ బరాజ్‌కి 6.27 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చి న వరదను వచ్చి నట్టు కిందికి విడుదల చేస్తున్నారు.


### కాళేశ్వరం లింక్-1, 2 ద్వారా పంపింగ్ షురూ

మిడ్‌మానేరు జలాశయం నుంచి అన్నపూర్ణ పంప్‌హౌజ్ ద్వారా గోదావరి జలాల తరలింపునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-2లో భాగమైన నంది పంప్‌హౌజ్‌లోని ఒక పంప్ ద్వారా 3150 క్యూసెక్కులను మేడారం రిజర్వాయర్‌లోకి వేసి అక్కడి నుంచి గ్రావిటీ కాల్వ ద్వారా రామడుగు రిజర్వాయర్‌కు తరలిస్తున్నారు. రామడుగు నుంచి 3150 క్యూసెక్కులను గాయత్రి పంప్‌హౌజ్‌లోని ఒక పంప్ ద్వారా మిడ్‌మానేరు రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు.

శ్రీరామ్‌సాగర్ నుంచి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా గ్రావిటీతో మరో 12,600 క్యూసెక్కులు మిడ్‌మానేరులోకి వచ్చి చేరుతుండడంతో జలాశయంలో నిల్వలు 13.78 టీఎంసీలకు చేరాయి. దీంతో మిడ్‌మానేరు నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు లింక్%-%4లో భాగమైన అన్నపూర్ణ పంప్‌హౌజ్‌లోని ఒక పంపు ద్వారా 3200 క్యూసెక్కులను అనంతగిరి రిజర్వాయర్‌లోకి వేస్తుండటంతో రిజర్వాయర్‌లో నిల్వలు 3.5 టీఎంసీలకు గాను 1.06 టీఎంసీలకు చేరాయి. మిడ్‌మానేరు నిల్వ సామర్థ్యం 27.5 టీఎంసీలు కాగా నిల్వలు 25.77 టీఎంసీలకు చేరితే 4 పంపులను ఆన్‌చేసి రోజుకు కనీసం ఒక టీఎంసీ జలాలను తరలించుకునే అవకాశం కలగనుంది. రంగనాయకసాగర్ నుంచి రెండు పంపుల ద్వారా 2534 క్యూసెక్కుల నీళ్లను మల్లన్నసాగర్‌లోకి ఎత్తిపోస్తుండటంతో రిజర్వాయర్‌లో నిల్వలు 50 టీఎంసీలకు గాను 10.38 టీఎంసీలకు చేరాయి.

### శ్రీశైలం, సాగర్‌లో ఇలా..

దోమలపెంట/నాగార్జునసాగర్: కృష్ణాపరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఎగువన గల శ్రీశైలం జలాశయానికి 3,61,654 క్యూుసెక్కుల వరద వచ్చి చేరుతుండగా.. దిగువకు స్పిల్‌వే మీదుగా 3,44,750 క్యూసెక్కులు, కుడి, ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా 65,436 క్యూసెక్కులు మొత్తం



సాగర్ జలాుశయంలోకి 4,10,186 క్యూసెక్కులు విడుదల చేస్తున్నాురు. సాగర్‌నుంచి 3,94,573 క్యూసెక్కులు వదులుతున్నారు.

# ఎన్డిఎ అభ్యర్థికి సపోర్ట్ చేయండి.. ప్రతిపక్షలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి పవికి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాక.. ఆ పదవిలో ఎవరు భర్తీ చేస్తారన విషయంలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఎన్డిఎ.. మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తున్న సిపి రాధాకృష్ణన్‌ను తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. అయితే తాజాగా ప్రధాని మోదీ రాధాకృష్ణను ఉప రాష్ట్రపతిగా చేసేందుకు ప్రతిపక్షాలు మద్ధతు ఇవ్వాలని కోరారు. ఎన్నిక లేకుండా ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు అన్ని ప్రతిపక్షపార్టీలు సహకరించాలని మోదీ కోరికనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డిఎ ఎంపిల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను మోదీ ఎంపిలకు పరిచయం చేశారు. ఆనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రలు సన్మానించారు.

# విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి ::: అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ప్రమాదంగా మారిన కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆయన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వైర్లను తొలగించాలని కేబుల్ ఆపరేటర్లకు ఏడాదిగా నోటీసులు ఇస్తున్నా స్పందించకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్ల వల్ల ప్రజల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఇక ఏమాత్రం ఉపేక్షించాల్సిన అవసరం లేదని, బలవంతంగా తొలగించే కార్యక్రమం చేపట్టాలని స్పష్టంచేశారు. అనుమతులు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకునేవారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ కనెక్షన్ తీసుకునేవారు విద్యుత్ శాఖ సిబ్బంది సహాయంతోనే ఏర్పాటు చేసుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తుల ద్వారా కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు. దీనిపై కన్సల్టెంట్ సంస్థ ఇచ్చిన నివేదికపై ఆయన చర్చించారు. సాగునీరు సమృద్ధిగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ ఎత్తిపోతల పథకాల కింద విద్యుత్ సరఫరా, వినియోగంపై కూడా సమావేశంలో చర్చించారు.

# శాఖల సమన్వయ లోపంతోనే సమస్యలు

చెబుతుంటారు. దశాబ్దాలు గడుస్తున్నా వివాదాలు మాత్రం పరిష్కా రం కావడం లేదు’అని వ్యా ఖ్యానించింది. చెరువు నీరు ప్రవహించే మార్గమైతే పాస్ పుస్తకాలు ఎలా జారీ చేశారని అడిగింది. జవహర్‌నగర్ కాంపౌండ్ వాల్ తొలగింపుపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది. జవహర్‌నగర్ కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి డ్రైనేజీ, మురుగునీటిని తన భూమిలోకి అనుమతిస్తూ నీరుపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిర్ణ యం తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ కాచిగూడకు చెందిన పల్లె నర్సింహారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. మునక నుంచి బయటపడేందుకు ప్రహరీ కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. సమస్యను తెలియజేస్తూ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించాలని పిటిషనర్‌కు సూచించారు. కౌంటర్ దాఖలు చేయా లని ప్రతివాదులను ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేశారు.

# ప్రజల నడ్డి విరిచే పన్నులు ఎత్తివేయాలి

జీఎస్‌టీ జాతీయ కౌన్సిల్ సమావేశ నేపథ్యంలో ప్రధానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

### చేనేతపై జీఎస్‌టీ రద్దు చేయాలి

‘తెలంగాణలో చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై పన్నులు ఉండకూడదని భావించాం. కానీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేనేత వస్త్రాలపై తొలుత 5శాతం విధించి ఆ తర్వాత 12శాతానికి పెంచాలని నిర్ణయించింది. దేశవ్యాప్త వ్యతిరేకత వెల్లువెత్తడంతో 12శాతం పన్ను విధింపు నిర్ణయాన్ని వాయి దా వేశారు. చేనేతపై పన్ను విధింపును విరమించుకోవాలి. జీఎస్‌టీలోనీ 12శాతం స్లాబ్ ను రద్దు చేసి పేద, మధ్య తరగతి ప్రజ లకు మేలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. మొత్తం జీఎస్టీ ద్వారా సమకూరే రూ.22 లక్షల కోట్లలో 12% స్లాబ్ వాటా కేవలం 5శాతం మాత్రమే. దశాబ్ద కాలంగా నిత్యావసరాలపై జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచిన బీజేపీ ప్రభుత్వం స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటోంది.

### పెట్రో, ఎల్‌పీజీ ధరలను తగ్గించాలి

పెట్రో ఉత్పత్తులు, ఎల్పీజీ ధరలను తగ్గిస్తే పరోక్షంగా ఇతర నిత్యావసరాల ధరల భారం కూడా తగ్గుతుంది. సెస్సుల రూపంలో రాష్ట్రాల ఆదాయాన్ని దెబ్బకొట్టే కుట్రకు పాల్పడిన కేంద్రం సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసింది. పెట్రో ఉత్పత్తులు, ఎల్పీజీ రేట్లను వెంటనే తగ్గించి సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలి. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు, విద్యకు సంబంధించిన ఫీజులు, కేన్సర్ చికిత్సకు అవసరమైన ఔషధాలపై విధిస్తున్న జీఎస్‌టీని పూర్తిగా ఎత్తివేయాలి’అని ప్రధానికి రాసిన లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ సర్కారు ముక్కు నేలకు రాయాలి: కేటీఆర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని అడ్డాకుల మండలం గుడిబండ పెద్దవాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్‌డ్యామ్ 2 నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని కేటీఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల సంగతిని పక్కన పెడితే ఒక్క ఇటుక ముక్క కూడా సరిగా పేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు క్షీణించాయ ని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. చందానగర్ నగల దుకాణంలో దోపిడీ, కూకట్‌పల్లిలో 12ఏళ్ల బాలిక దారుణ హత్య దిగజారిన శాంతిభద్రతలకు అద్దం పడుతున్నాయన్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి పాటుపడాలి






**ఇస్రో చైర్మెన్ డాక్టర్ వి. నారాయణన్**

**ఘనంగా ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం....**

**ఇస్రో చైర్మెన్ డాక్టర్ వి. నారాయణన్కు గౌరవ డాక్టరేట్....**

**హాజరైన గవర్నర్ జిష్ణుదేవ వర్మ....**

**ఏర్పాట్లతో తీవ్ర ఇబ్బందులకు గురైన విద్యార్థులు...**

సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు దేశం అన్ని రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందిందని ఇస్రో చైర్మెన్ డాక్టర్ వి. నారాయణన్ అన్నారు. వందో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే రోజుకల్లా అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు 'సొసైటీ' ద్వారా సమాజాభివృద్ధికి తమ వంతు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్సిటీ చరిత్రలో తొలిసారిగా 1258 మంది పీహెచ్ పట్టాలు పొందారు. 2022-2023 విద్యాసంవత్సరానికి గాను 58 బంగారు పతకాలు, 2023-2024 విద్యాసంవత్సరానికి గాను 63 బంగారు పతకాలు, మొత్తం 121 బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఇంగ్లీష్ లో ఉత్తమ పరిశోధక గ్రంథం సమర్పించిన గిరిజన విద్యార్థికి రాష్ట్ర గవర్నర్ పేరుతో ఒక బంగారు పతకం, ఐఏఎస్ అధికారిణి దేవసేన తండ్రి పేరుపై ఎంబీఏ ఫైనాన్స్లో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ప్రొఫెసర్ సముద్రాల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ బంగారు పతకాలను నూతనంగా ప్రదానం చేశారు. వేడుకలు ప్రారంభం కాకముందు వివిధ శాఖల డీన్లు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశం లాంఛనంగా నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన పట్టాల ప్రదాన కార్యక్రమానికి వర్సిటీ చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్య అతిథిగా డాక్టర్ నారాయణన్ హాజరయ్యారు. వేదికపై ముఖ్య అతిథి తో పాటు గవర్నర్, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు, ఐఏఎస్ అధికారిణి దేవసేన, ఓఎస్డీ, డీన్లు ఆసీనులయ్యారు. అనంతరం వీసీ పట్టాలు, పతకాలు పొందనున్న విద్యార్థులచే వర్సిటీ సాంప్రదాయం ప్రకారం ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా వర్సిటీ నివేదికను వీసీ చదివి వినిపించారు. ఆ తరువాత గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ నారాయణన్కు గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేశారు. అనంతరం స్నాతకోత్సవ ఉపన్యాసాన్ని వెలువరించిన డాక్టర్ నారాయణన్ మాట్లాడుతూ తనకు వచ్చిన గౌరవ డాక్టరేట్ దేశ అంతరిక్ష విభాగంలోని ఇరవై వేల మంది ఉద్యోగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. 'అరైజ్, అవేక్ అండ్ స్టాప్ నాట్ టిల్ ద గోల్ ఇస్ అచీవ్డ్' అనే స్వామి వివేకానంద స్లోగన్ను ఉటంకిస్తూ లక్ష్యాలను చేరుకునేందుకు శ్రమించాలని సూచించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుని భూమిపైకి తిరుగివచ్చిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా నిలిచాడని గుర్తు చేశారు. కానీ దీనివెనుక ఎంతో మంది కష్టం దాగి ఉందని చెప్పారు. ఈ ఏడాది విజయవంతంగా 100వ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి ప్రయోగించిందని పేర్కొన్నారు. భారతీయులను చంద్రుడిపైకి తీసుకెళ్లే భవిష్యత్ తరాల లాంచ్ వెహికిల్కు ఉపయోగించే మూడవ లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి అనుమతి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో భారత దేశం ఉన్నత శిఖరాలను అధిరోహించిందన్నారు. ప్రపంచమంతా ఇస్రో వైపు చూస్తోందని చెప్పారు. ఒకప్పుడు విదేశాల నుంచి వస్తువులు దిగుమతి చేసుకుని అన్నీ అసెంబుల్ చేసి ఉపగ్రహ ప్రయోగం చేసిన స్థాయి నుంచి స్వదేశంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలు ప్రయోగం చేసే స్థాయికి చేరుకున్నామని వివరించారు. హృదయం ఎంత స్వచ్ఛమైనది అయితే ఎదుగుదల అంత గొప్పగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. దేశ ఉన్నత విద్యారంగంలో తనదైన ముద్ర వేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... ఓయూ కీర్తి ఎంతో గొప్పదని అన్నారు. ఎంతో మందిని ఓయూ తీర్చిదిద్దిందని చెప్పారు. దేశ విద్యారంగంలో జాతీయ విద్యా విధానం- 2020 ఒక మైలురాయిగా అభివర్ణించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మాతృభాష ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం బంగారు పతకాలు ప్రదానం చేసిన గవర్నర్ దాదాపు మూడింట ఒకవంతు పీహెచ్ పట్టాలు ప్రదానం చేసి వెళ్లిపోవడంతో విద్యార్థులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్, ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసులు, పీఆర్వో ప్రొఫెసర్ ప్యాట్రిక్, ఏపీఆర్వో రఘుపతి, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లోపాయమానంగా ఓయూ స్నాతకోత్సవం

ఓయూ అధికారులు అట్టహాసంగా నిర్వహించిన స్నాతకోత్సవం ఎక్కడ చూసినా లోపాలమయంగా కనిపించింది. మీడియా ప్రతినిధులకు ఇచ్చిన పాస్లపై ప్రముఖ పత్రికలో ప్రచురించిన కథనంలో పేర్కొన్న విధంగానే రిపోర్టర్లను భద్రతా సిబ్బంది నిలిపివేశారు. ప్రధాన గేటు నుంచి కాదని మరో గేటు వైపు నుంచి రావాలని చెప్పి, అక్కడకు వెళ్లగా అక్కడి నుంచి ప్రవేశం నిరాకరించారు. తీరా అక్కడే ఉన్న వర్సిటీ అధికారులు కల్పించుకుని మీడియా ప్రతినిధులను లోపలికి పంపించారు. భద్రతా ఏర్పాట్లలో డొల్లతనం కనిపించింది. తనిఖీలు సైతం తూతూ మంత్రంగానే నిర్వహించారు. సెల్ఫోన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని పేర్కొన్న అధికారులు ఆడిటోరియంలో మాత్రం ఆ ఊసే మరిచారు. విద్యార్థులు ఆడిటోరియంలో సెల్ఫోన్లలో ఫొటోలు దిగుతుండడంతో వారిని కూర్చోవాలని వేదికపై నుంచి అదేపనిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేయాల్సి వచ్చింది. కుర్చీల కేటాయింపులో తీవ్ర గందరగోళం నెలకొంది. వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ఇతర ఉన్నతాధికారులకు సైతం ప్రత్యేకంగా కుర్చీలు కేటాయించకపోవడంతో వారు మీడియా ప్రతినిధులకు కేటాయించిన కుర్చీలలో కూర్చున్నారు. మరోవైపు ఒకే నంబర్లు మీడియా ప్రతినిధులు, బంగారు పతక దాతలకు కేటాయించారు. బంగారు పతకాలు, పీహెచ్ఏ పట్టాలు స్వీకరించే వారికి అందజేసే కిట్ (స్నాతకోత్సవ ప్రసంగం, గవర్నర్ ప్రసంగం, వీసీ సమర్పించే నివేదిక, స్నాతకోత్సవ వివరణాత్మక నివేదక, ఓయూ లోగోతో కూడిన కండువా)లు సైతం అభ్యర్థులందరికీ అందజేయలేకపోయారు. దీనిపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2,200 రుసుము తీసుకుని కనీసం కిట్ కూడా ఇవ్వలేదని అధికారులపై మండిపడ్డారు. కనీసం మంచినీరు సైతం సరఫరా చేయడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు.

## గణేష్ విగ్రహాలకు రాకపోకలకు మరియు మండపాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలి



అంబర్ పేట్: ఆగస్టు 19బీ( వాయిస్ టూ డే) : అంబర్పేట్లో విద్యుత్ తీగలు చాలా కిందికి ఉన్నాయి , గణేష్ విగ్రహాలకు రాకపోకలకు మరియు మండపాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించి లేదా పైకి కట్టించాల్సిందిగా విద్యుత్ అధికారులకు .బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇటీవల చాలా సంఘటన జరిగి అమాయక ప్రజలు బలైపోయారు, కాబట్టి అంబర్పేట్లో ఎలాంటి అవాంచిత సంఘటన జరగకుండా విద్యుత్ అధికారులకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ,గణేష్ మండపాలకు ఎలాంటి ఆఖంట వచ్చినా తక్షణమే పై స్థాయి అధికారులు స్పందించాలని మా యొక్క డిమాండ్, పండుగ నిమిత్తం సరిపోను సిబ్బందిని కేటాయించాలని యశ్వంత్ కోరారు.



## పోలీస్ అధికారులతో కలిసి పోలింగ్ బూత్ సెంటర్లను పరిశీలించిన జిహెచ్ఎంసి అధికారులు

జూబ్లీహిల్స్. 19 ఆగస్ట్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని పోలింగ్ సెంటర్లను మంగళవారం పంజాగుట్ట ఏసిపి వెంకట్ రడ్డి, జూబ్లీహిల్స్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, మరియు ఇతర పోలీసు అధికారులతో కలిసి, జిహెచ్ఎంసి సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి, మరియు ఎలక్షన్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మంగతాయారు తో కలిసి, పోలింగ్ సెంటర్ల ను మరియు గణేష్ మండపాల ఏర్పాట్లను, నిమజ్జనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలపై మంగళవారం పరిశీలించడం జరిగింది.



## కేంద్రీయ విద్యాలయంలో బాలికలకు జాతీయస్థాయి క్రీడలు

### ముఖ్యఅతిథిగా హాజరైన కల్నల్ షాజీ

కంటోన్మెంట్: ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్రీయ విద్యాలయ హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో పికెట్ లోని కెవి పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. 54వ జాతీయ స్థాయి కేంద్రీయ విద్యాలయ క్రీడలకు ముఖ్యఅతిథిగా కల్నల్ షాజీ హాజరై ప్రారంభించారు. కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు చెందిన అండర్ 14,17,19 లకు చెందిన విద్యార్థినులకు రూప్ స్కిప్పింగ్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపేందర్ సింగ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 22 కేంద్రీయ విద్యాలయ పాఠశాలల నుండి 287 మంది విద్యార్థినిలు ఈ క్రీడలలో పాల్గొన్నట్లు. ఆయన పేర్కొన్నారు. విద్యార్థులలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణీలలో ఆటల పట్ల మరింత మక్కువను పెంచే విధంగా మెళుకువలు అందజేసి ఉత్సాహాన్ని నింపారు. అమ్మాయిలు కేవలం విద్యలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు





## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలు అందజేసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం నియోజక వర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మహమ్మద్ ఇబ్రహీం (మక్బూల్) నియామకం

- జూబ్లీహిల్స్19 ఆగస్ట్ .(వాయిస్ టుడే): వెంగల్ రావు నగర్ డివిజన్ జవహర్ నగర్లో నివసిస్తున్న సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ గా మహమ్మద్ ఇబ్రహీం (మక్బుల్ ) ను నియమిస్తూ, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని గాంధీభవన్లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా, మహమ్మద్ ఇబ్రహీం (మక్బూల్ ) మాట్లాడుతూ, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నాకు అవకాశం ఇచ్చి నియమించిన మల్లికార్జున్ ఖర్గే , ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ , తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు టీపీసీసీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ఈ నియమికం పత్రం ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ రోజు నుండి అన్ని కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికుడుగా పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రంలో వెంగళరావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మనోజ్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .



## వెంగల్ నగర్ డివిజన్ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ...

జూబ్లీహిల్స్ 19ఆగస్ట్( వాయిస్ టుడే): వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్(మస్జిద్ గడ్డ) బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో పాటు, సీసీ రోడ్డు పనులు కూడా నిలిచిపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నరు,స్థానిక ప్రజలు తో కలసి బస్తీ లో పర్యటించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా పరిష్కారం చేస్తామన్నారు.. త్వరలోనే డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు మొదలు అయ్యేలా చర్యలు తీసుకుంటా" అని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ బద్రు, ఏ ఈ అవినాష్, ఎలక్ట్రికల్ ఏ ఈ తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాజ్, బోడ రవి.. మక్బుల్ , శివ, అజాం, తక్సిన్, అక్బర్, లక్ష్మి రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## గంధమల్ల చెరువుకు పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుకుతున్నాయి. తుర్కపల్లి మండలంలో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పారుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మకు,చీర,కుంకుమ, పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షం లేని సమయంలో నగముల చెరువును నింపడం దానితోపాటు మిగతా చర్యలను నింపడం జరిగిందని ఇప్పుడు వరణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 20 ఆగష్టు 2025

# డీప్ ఫేక్, సైబర్ భద్రతపై గీతంలో కార్యశాల

## లాంఛనంగా ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ) ఆధ్వర్యంలో 'సైబర్ భద్రతలో డీప్ ఫేక్ బెదిరింపులు: గుర్తింపు, నివారణ, నైతిక సవాళ్లు' అనే అంశంపై రెండు వారాల (12 రోజుల) అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) నిర్వహిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) శిక్షణ, అభ్యాసం (ఏటీఏఎల్) అడ్వాన్స్ డ్ పథకం కింద ఏర్పాటు చేసిన ఈ కార్యశాలను ఐఐటీ హైదరాబాదు ప్రొఫెసర్ డాక్టర్ నరహరి శాస్త్రి లాంఛనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పరిజ్ఞానంలో భారతీయుల శక్తి, సామర్థ్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో ముందుకు సాగడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, పెద్ద భాషా నమూనాలు (ఎల్ఎల్ఎం) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికలను మనం స్వీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికే మనం పారిశ్రామిక విప్లవం, ఆటోమేషన్ వంటి వాటిని అందిపుచ్చుకోలేకపోయామని, కానీ ఈసారి అది పునరావృతం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారంతా వినూత్న విధానాలను అవలంబించాలని ప్రోత్సహించారు. ప్రతిభను పెంపొందించుకోవాలని, బోధనతో పరిశోధనను అనుసంధానించాలని, సురక్షితమైన డిజిటల్ విధానాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు డాక్టర్ నరహరి శాస్త్రి సూచించారు.

ఇంత మంచి కార్యశాల నిర్వహణ బాధ్యతను తమపై ఉంచినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం (భారతీయులు) ఎవరికీ తీసిపోమని, జ్ఞాన ఉత్పత్తి, సాంకేతిక ఆవిష్కరణలలో ముందుండి ప్రపంచాన్ని ఏలాలని ఆయన అభిలషించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని గీతంకు తీసుకొచ్చేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అక్కలక్ష్మి తన స్వాగతోపన్యాసంలో అతిథులను ఆహ్వానించారు. ఐఐటీ హైదరాబాదు, ట్రిబుల్ ఐటీ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, ఐబీఎం, గూగుల్, టెక్ మహీంద్రా, ఇతర ఐటీ సంస్థల నుంచి ప్రముఖ వక్తలు ఈ రెండు వారాల కార్యశాలలో పాల్గొంటారని తెలియజేశారు. ఆగస్టు 30 వరకు కొనసాగనున్న ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో డీప్ ఫేక్ బెదిరింపుల పెరుగుతున్న ముప్పుకు వ్యతిరేకంగా సైబర్ భద్రతను బలోపేతం చేయడంపై ఇందులో పాల్గొనేవారికి విలువైన అంతర్దృష్టులను అందించనున్నారు.



## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీడే

పటాన్చెరు : నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు శంకర్, మహిపాల్ రెడ్డి, పవన్, సునీల్, అనిల్, సాగర్, వీరన్న, నగేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు రెండు అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

### మానవత్వమే మా ధర్మం MDR ఫౌండేషన్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సమాజ సేవనే ప్రధాన కర్తవ్యంగా భావిస్తూ, యువతలో మానవతా విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో MDR ఫౌండేషన్ ప్రతిరోజూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆ క్రమంలో, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఒక వృద్ధురాలికి కుటుంబ సభ్యుల్లా భావించి అంత్యక్రియలు నిర్వహించగా, మరోవైపు కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న 45 సంవత్సరాల అస్సాం కు చెందిన వ్యక్తి కుటుంబం, పిల్లలు ఉన్నప్పటికీ మద్యానికి బానిసై చివరికి జీవితాన్ని నిర్లక్ష్యం చేసుకుని ఒంటరితనంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, MDR ఫౌండేషన్ అతనిని కూడా తన కుటుంబ సభ్యుడిగా భావించి అంత్యక్రియలు నిర్వర్తించింది.



## యాదవ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న యాదవ సంఘం కళ్యాణ మండపం పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరితగతిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫాల్ సీలింగ్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు త్వరితగదన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, మేకల వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.




## బీజేపీ నేతల నిరసన వ్యాపారులు బంద్

హైద్రాబాద్, ఆగస్టు19(వాయిస్ టుడే):రామంతపూర్ లో ఆదివారం జరిగిన విద్యుత్ ఘాతంలో చనిపోయిన వారికి, విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ మంగళవారం బిజెపి పార్టీ తరఫున ప్రభుత్వాన్ని నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హబ్సిగుడ డివిజన్ లో రోడ్లపై నిరసనగా వ్యాపారులు బంద్ చేపట్టారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్ హబ్సిగూడా డివిజన్ ఓబీసీ అధ్యక్షులు అల్కాపురి సురేష్, ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు కట్ట భాస్కర రావు, సీనియర్ నాయకులు వంగల మధుమోహన్ రెడ్డి, వెంకటేష్, శివ, బాలకృష్ణ, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్ , రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ముచ్చకుర్తి ప్రభాకర్



సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ముచ్చకుర్తి ప్రభాకర్ ను నియమించినట్లు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టము పురుషోత్తమరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభాకర్ సంఘంలో చురుకైన నాయకుడిగా అంచలంచలు గా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా నియమింపబడ్డారన్నారు. ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి రాష్ట్రంలో మీడియా సెల్ కన్వీనర్ గా, రాష్ట్ర కార్యదర్శిగా, టిఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ ఇన్చార్జిగా, సీనియర్ జర్నలిస్టుగా, రైల్వే బోర్డు మెంబర్ గా, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ మెంబర్గా, ఆహార సలహా సంగ సభ్యులుగా, పలు పదవులు అలంకరించారన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే ముఠాగోపాల్

### పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే



సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): వరుస వర్షాల వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఎలాంటి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం

రాంనగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ బస్తీలో మంగళవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, వాటర్ వర్క్స్ జిఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం మోహన్ రాజ్, జిహెచ్ఎంసి డిఈ గీత తదితర అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. శ్రీరామ్ నగర్ బస్తీలో వరద నీరు తొలగింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ బస్తీలో వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రాగానే వెంటనే అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. వరద నీరు తొలగింపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వరస వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిహెచ్ఎంసి తో పాటు అన్ని విభాగాల అధికారులకు అప్రమత్తం చేశామని తెలిపారు. అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నే దామోదర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు ఆర్ జయదేవ్, సత్యనారాయణ, కృష్ణ, బస్తీ అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యం విషయంలో అశ్రద్ధ వద్దు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం విషయంలో అశ్రద్ధ చూపకుండా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4.62 లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదుగా మారిందని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే అనేకమంది కి తాను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం పొందిన తర్వాత వారు సాధారణ స్థితికి చేరుకున్నారని వివరించారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారికి ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని చెప్పారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, నాయకులు నాగులు, అశోక్ యాదవ్, లక్ష్మీపతి, మహేష్ యాదవ్, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, సత్యనారాయణ, అబ్బాస్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజలు విజ్ఞప్తి ఇటీవల వస్తున్న వర్షాలకు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

### సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. వర్షాల సమయంలో మ్యాన్ హెూల్స్ దగ్గర, విద్యుత్ స్తంభాల వద్ద, అలాగే నీటితో నిండిన రహదారులపై అత్యంత జాగ్రత్త వహించాలి. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్థానిక పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు లేదా సంబంధిత శాఖల వారిని సంప్రదించి సహాయం పొందగలరు. అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. మనమందరం జాగ్రత్తగా ఉంటేనే మన ప్రాణాలు, మన కుటుంబాల సురక్షితత్వం కాపాడగలుగుతాం. లోతట్టు ప్రాంతాల్లో నివసించే పిల్లలు, వృద్ధులను ,అందరినీ సంబంధిత అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలి .

# పునరుత్పత్తిలో అనైతిక పద్ధతులను తగ్గించడానికి ట్రూత్ ల్యాబ్స్ కొత్త విధానం

## ట్రూత్ ల్యాబ్స్, జీనోమ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గాంధీ



సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): పునరుత్పత్తి సాంకేతిక పరిజ్ఞానంలో అనైతిక పద్ధతులను తగ్గించడానికి ట్రూత్ ల్యాబ్స్, జీనోమ్ ఫౌండేషన్ సంయుక్తంగా విట్రో పెట్రిలైజేషన్ (ఐ వి ఎఫ్), ఇంట్రా సైటోప్లస్మిక్ స్పెర్ఫ్ ఇంజక్షన్ (ఐ సి ఎస్ ఐ) అనే ఒక కొత్త విధానాన్ని తీసుకురావడం జరిగిందని ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ గాంధీ తెలిపారు. మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జీనోమ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గాంధీ, డైరెక్టర్ డాక్టర్ కనక భూషణం, డాక్టర్ లక్ష్మి చిరు మామిళ్ళ, ప్రసాద్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ సుమ ప్రసాద్, డీఎన్ఏ ఎగ్జామినర్ డాక్టర్ విజయ్, శాస్త్రి లు కొత్త విధానం గూర్చి వివరించారు. సంతానం లేని తల్లితండ్రుల ను మోసం చేస్తూ, వారి అపనమ్మకం పై లాభార్జన కు దారి చూస్తున్న ప్రైవేట్ క్లినిక్ లు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయన్నారు. సరోగసి వంటి సహాయక పునరుత్పత్తి సాంకేతిక లో అనైతిక పద్ధతులను ఎదుర్కోవడానికి ఒక కొత్త కార్యాచరణ ప్రారంభించామన్నారు. భారతదేశంలో మొట్ట మొదటి సారిగా ఐఎస్ఓ సర్టిఫైడ్ సైన్స్ సంస్థ ట్రూత్ ల్యాబ్స్ శిశు జననాల లో జీవ గుర్తింపు మోసాన్ని నిరోధించడానికి చట్టబద్ధంగా పరిష్కరించడానికి వేగవంతమైన డిఎన్ఏ పరీక్షలు అందిస్తున్నామని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న సంతానోత్పత్తి టెక్నాలజీ వల్ల అనైతిక పద్ధతుల ద్వారా దాత నమూనా సరోగసి గా మారువేషంలో నవజాత శిశువుల అక్రమ రవాణా కు డిఎన్ఏ జీవ సంబంధ ధ్రువీకరణ తో విప్లవాత్మక పరిష్కారాన్ని అందిస్తూ అనైతిక పద్ధతులను ఈ నూతన విధానం అడ్డుకుంటుందని సూచించారు. డీఎన్ఏ ద్వారా జన్యు ధ్రువీకరణ ప్రవేశపెట్టడం ద్వారా నవజాత శిశు మూలం తల్లిదండ్రుల వాదనలను గుర్తించ గలుగుతుందన్నారు. దీని ద్వారా అనధికార దోపిడీ, తప్పు చేయడం వంటివి నిరోధించ బడతాయని తెలిపారు. జన్యుపరమైన రుగ్మతలు లేకుండా ఆరోగ్యకరమైన శిశువులను అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో నిపుణులైన సైంటిస్టులు, ఆసుపత్రి సిబ్బందితో సహకారం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అందువల్ల పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లలకు జన్మను ఇవ్వాలనే కలలను కాపాడుకోవచ్చని సూచించారు. సంతానోత్పత్తి కోసం సహాయక పునరుత్పత్తి కేంద్రాలకు వెళ్ళినప్పుడు, శిశువు జన్మించిన తర్వాత డిఎన్ఏ టెస్ట్ కి వెళ్తామని ముందుగానే తెలియజేస్తే అనైతిక పద్ధతులు ఉపయోగించే పునరుత్పత్తి కేంద్రాలు ఆ పద్ధతులను నిలిపివేస్తాయని, పిల్లలు లేని తల్లిదండ్రులు ఇలా అనైతిక పద్ధతులకి ఫుల్ స్టాప్ పెట్టవచ్చని సూచించారు.

# ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ఆందోళన

కూకట్ పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) : కూకట్ పల్లి, బాలానగర్ మండల విద్యాధికారుల(ఎం ఈ ఓ ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. ఏకంగా మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎంఈ ఓ కు అప్పగించాలని కూకట్ పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూకట్ పల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి పరిధిలోగల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కూకట్ పల్లి మండలం కు చెందిన మండల విద్యాధికారి కార్యాలయం లో గత కొంత కాలంగా బాలానగర్ ఎం ఈ ఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి ఎం ఈ ఓ కు కార్యాలయం లేకుండా పోయింది. కూకట్ పల్లి మండలానికి ఎం ఈ ఓ కార్యాలయం ఉండి కూడా లేనట్లే అయిందని, కూకట్ పల్లి మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకోవడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్స్ , రిటర్మెంట్ అయిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ జిల్లా



పరిషత్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయానికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చి ఎవరు అందుబాటులో లేకపోవడం తో డోర్ లాక్ అంటూ తిరిగి వెళ్లడం జరుగుతుందని ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా మండల విద్యాధికారి విద్యా వ్యవస్థకు సంబంధించిన ఏదైనా ఒక ప్రొసీడింగ్ తీయాలన్నా, మండల పరిధిలో విద్యా వ్యవస్థ పై ఏదైనా ఒక మీటింగ్ పెట్టాలన్న కనీసం కార్యాలయం లేకపోవడంతో ఉపాధ్యాయులు, ఎం ఈ ఓ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్ పల్లి మండల పరిధిలో గల ఎం ఈ ఓ కార్యాలయమును కూకట్ పల్లి అధికారులకు అప్పగించాలని మండలం లో ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ఎవరు స్పందించకపోవడం తో ఉపాధ్యాయులు తమ నిరసనను తెలియజేశారు. ఇకనైనా ఉన్నత అధికారులు బాలానగర్ లోని ఎం ఈ ఓ కార్యాలయానికి సదరు ఎం ఈ ఓ ను పంపించాలని డిమాండ్ చేశారు.



## మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### 18 కిలోల గంజాయి, రెండు సెల్ఫోన్లు స్వాధీనం

సికింద్రాబాద్, ఆగస్టు19 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్రమంగా మాదకద్రవ్యా (గంజా) లను సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసిన ఘటన దోమల్ గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జోన్ డిసిపి కె శిల్పవల్లి, అదనపు డిసిపి ఆనంద్, గాంధీనగర్ డివిజన్ ఏసిపి యాదగిరి దోమలగూడ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై కే శ్రీనివాస్ రెడ్డి లు వెల్లడించిన వివరాలు ప్రకారం మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో లిబర్టీ టి జంక్షన్ సమీపంలోని అంబేద్కర్ కాలనీ సూరజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎదురుగా ట్రావెల్ బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గమనించి అందించిన విశ్వసనీయ సమాచారం మేరకు దోమలగూడ పోలీసులు వారిని పట్టుకుని వారి వద్ద నుండి 18 కిలోల గంజాయి (4,50,000/-వేల విలువ) రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు 1.కోమల్ సోమినాథ్ ప్యార్, 2. సాహిర్ మహేష్ సలుంకేలు ఔరంగాబాద్ వాసులుగా గుర్తించామన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో బాబు అనే వ్యక్తి నుండి మారకద్రవ్యాలు కొనుగోలు చేసి ఔరంగాబాద్ లో అవసరమైన వారికి అధిక ధరలకు విక్రయించాలని చూస్తున్నట్లుగా గుర్తించామన్నారు. కేసు నమోదు చేసుకొని సరఫరా గొలుసు గుర్తించడానికి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం, గర్భిణీ బాలింతల హాజరు శాతం పెంచే విధంగా పనిచేయాలి

### - అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మహిళ శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లాలోని సీడీపీఓలు, సూపర్వైజరులకు అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజు తన ఛాంబర్ లో అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం,గర్భిణీ బాలింతల హాజరు శాతం పెంచే విధంగా పనిచేయాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యలక్ష్మీ భోజనం మెనూ ప్రకారం పెట్టాలన్నారు. అంగన్వాడి కేద్రంలో నమోదయిన లబ్ధిదారులకు ఈ కేవైసీ చేయించాలని, ఆధార్ అప్డేషన్ లేని లబ్ధిదారులు,వివరాలు సేకరించి,ఆధార్ క్యాంపులు నిర్వహించాలని,క్షేత్ర స్థాయిలో సీడీపీఓలు. సూపర్వైజర్ లు ప్రతి రోజు అంగన్వాడి సెంటర్ సందర్శించి టూర్ డైరీ లు సమర్పించాలని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు. సిడిపిఓ లు జ్యోష్ణ. స్వరాజ్యం. శైలజ. సమీరా. యామిని . జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న రామ్ నరసింహ గౌడ్



సికింద్రాబాద్, ఆగస్ట్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం 84 వ స్నాతకోత్సవం సందర్బంగా ఓయూ ఠాగూర్ అడిటోరియం లో జరిగిన స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డా. నారాయణ్, వీసీ కుమార్ మొగుళం" చేతుల మీదుగా తెలంగాణ డాక్టరేట్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలంగాణ హైకోర్టు క్రిమినల్ అడ్వకేట్, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ న్యాయ శాస్త్ర విభాగంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

## నాలుగు బంగారు పతకాలు అందుకున్న దబ్బీకర్ శిరోలి




సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్న అన్న నానుడికి సాక్ష్యం దబెకర్ షిరోలి. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో దబెకర్ షిరోలి విద్యార్థిని ఒకేసారి 4 గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మెన్ నారాయనన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా ఈ గోల్డ్ మెడల్స్ ఆమె అందుకుంది. శిరోలి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మె ఎస్సీ డి.ఆనంద్ కుమార్ కూతరు.

## పీహెచ్డీ పట్టాను అందుకున్న వికలాంగుల సంక్షేమ శాఖ హెల్త్ పర్సన్ శైలజ



సికింద్రాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): వికలాంగుల సంక్షేమ శాఖలో మాట్రోన్ ఐసీ, హెల్త్ పర్సన్గా సేవలు అందిస్తున్న వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన డి.శైలజ మంగళవారం జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ చేతుల మీదుగా పిహెచ్డి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈమె "ఏ స్టడీ ఆఫ్ టీచింగ్ ఇంగ్లీష్ యాజ్ ఏ సెకండ్ లాంగ్వేజ్ డిఫరెంట్ ఏ బుల్డ్ స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ఐ సి టి అనే అంశంపై రీసెర్చ్ పూర్తి చేశారు.

# మండప నిర్వహాకులు భద్రతా చర్యలు పాటించాలి

### ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, ఐపిఎస్

హైదరాబాద్, ఆగస్టు 19: వినాయక చవితి ఉత్సవాలను భక్తి భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి ఐపిఎస్ సూచించారు. సెంట్రల్ పీస్ కమిటీ, ఈస్ట్ జోన్ పోలీసులు మంగళవారం అడికెమెట్, లలితానగర్ కమ్యూనిటీ హాల్లో మండప నిర్వహాకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ బాలస్వామి మాట్లాడారు. స్నేహ బంధం. ఐక్యత పెంపొందించడానికి నాడు బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రారంభించారని. అదే లక్ష్యం సంపూర్ణంగా పూర్తి చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పండుగలు జరుపుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పబ్లిక్ ప్రదేశాల్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించడానికి సంబంధిత శాఖల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించిన వ్యక్తుల ఫోన్ నెంబర్లు, పేర్లను అధికారులకు తప్పనిసరిగా అందజేయాలన్నారు. గణపతి ఉత్సవ నిర్వహాకులు



మండపాల ఏర్పాటులో భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. విద్యుత్ కేబుల్స్ వాడాలని, టేపులను ఉపయోగించాలని, గౌజేస్ ధరించాలని, అవసరమైన సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలనన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, ఏసీపీలు ఎం.మట్టయ్య. హరీష్ కుమార్, శశాంక్ రెడ్డి. వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఎస్. నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్ శ్యామ్, డాక్టర్ యూసుఫ్ హామీది, మధుసూదన్ సోమాని, ఫరీదుద్దీన్, డాక్టర్ మజారోద్దీన్, కాలీద్ షా, బసంతి కౌర్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చకుండా ఓయూకు వస్తే రేవంత్రెడ్డిని అడ్డుకుంటాం...

### తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి



సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉస్మానియా యూనివర్సిటీకి వస్తే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని అడ్డుకుంటామని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తూ ఏ ముఖం పెట్టుకుని వర్సిటీకి వస్తాడని ప్రశ్నించారు. ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా పేద విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, సమస్యలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరవై నెలల పాలనలో కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులను రాజకీయాలకు వాడుకుని నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాహుల్గాంధీ ని సిటీ లైబ్రరీకి తీసుకురావడంతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అట్టహాసంగా ప్రకటించి, ఆచరణలో మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్లు విడుదల చేసి, పరీక్షలు నిర్వహించిన వారికి ఆర్డర్ కాపీలు అందజేసి తమ ఖాతాలో వేసుకోవడం రేవంత్రెడ్డికే చెల్లిందని దుయ్యబట్టారు. గతంలో ఓయూ విద్యార్థులను బీరు, బిర్యానీ బ్యాచ్ అంటూ అవమానించిన రేవంత్ స్వార్ధ రాజకీయాల కోసం ఓయూన వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వర్సిటీ సమస్యలు పరిష్కరించిన తరువాతే ఓయూ గడ్డపై కాలుమోపాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఎంతమంది పోలీసు బందోబస్తు మధ్య వచ్చినా విద్యార్థుల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు.



## సెక్రటేరియట్ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఘనంగా సన్మానం

సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్మాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల రాష్ట్రపతి ఆమోదం లభించాలన్న డిమాండ్తో ప్రభుత్వ పిలుపుమేరకు తెలంగాణ సెక్రటేరియట్ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున సంఘ అధ్యక్షులు తీరందాసు యాదగిరి, ఉపాధ్యక్షులు మంగ దొడ్డి శ్రీనివాస్ ల నిబద్ధతను, ఉద్యమాన్ని గౌరవిస్తూ వారు ఉద్యమంలో పాల్గొని తమ స్వరాన్ని వినిపించినందుకు గాను, వారిని గౌరవిస్తూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అన్ని ఉద్యోగ సంఘాలు, అన్ని వర్గాల ఉద్యోగులు కలిసి తెలంగాణ సెక్రటేరియట్ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు తీరం దాస్ యాదగిరి, ఉపాధ్యక్షులు మంగదొడ్డి శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సంఘం అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ప్రేమ్, ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంధం సురేష్, మహిళా అసోసియేషన్ ప్రెసిడెంట్ రమాదేవి, జనరల్ సెక్రెటరీ నివేదిత, కోఆపరేటివ్ ప్రెసిడెంట్ రెండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు




## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ కన్వీనర్గా మద్దూరు శివాజీ

సికింద్రాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా మద్దూరు శివాజీ నియమితులయ్యారు. మంగళవారం ఉస్మాన్ గంజిలోని ఉత్సవ సమితి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమితి వైస్ ప్రెసిడెంట్ వైకుంఠం, సెక్రటరీ ఆలె భాస్కర్ లు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మద్దూరు శివాజీ మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే సమయంలో కరెంటు వైర్లను దృష్టిలో ఉంచుకోవాలని, ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చి పనులు చేసుకోవాలని కోరారు. మండపాలకు పోలీసులు, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్స్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి సింగ్, మహేందర్ బాబు, బుర్ర రాజకుమార్, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ మరియు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి




కూకట్పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే): ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ మరియు కార్పొరేషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద 36 గంటల ధర్నా కార్యక్రమములో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలోనీ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించాలని, అంతే కాకుండా సివిల్ సర్వీసులలో ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు వయస్సు 32 నుండి 36 కు పెంచాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో ఓసీ సామాజిక ఉన్న పేద వారి కోసం కార్పొరేషన్,ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి మరియు ఇతర జిల్లాల నుండి రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



తొర్రూరు, ఆగస్ట్ 19 వాయిస్ టుడే : చరిత్రలో నిలిచిపోయే ఫోటోలను సమాజానికి అందిస్తున్న ఫోటోగ్రాఫర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు సూర్నం రామ నర్సయ్య, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, క్లబ్ ఆప్ సేవా తరుణి జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప అన్నారు.

మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు,లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్లను శాలువులతో ఘనంగా సత్కరించారు. మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ జెండాను మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక చిత్రంతో చెప్పవచ్చని, చిత్రానిది విశ్వభాష అని పేర్కొన్నారు. పాత గుర్తులను నెమరు వేసుకునే అవకాశం ఫోటోలకే సొంతమని తెలిపారు. ఆర్థికంగా చితికిన ఫోటో, వీడియో గ్రాఫర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీ సేవలు మరువలేనివని సమాజంలో జరిగే అన్ని రకాల కార్యక్రమాలను బంధించి చాలామంది జీవితాల్లో మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర చారి, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సాయి, సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజనాపల్లి శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, సేవా తరుణి కార్యదర్శి లయన్ కూన పద్మావతి, లయన్ కుమార్ రెడ్డి లయన్ విజయ, లయన్ విమల, లయన్ వరలక్ష్మి, లయన్స్ ప్రతినిధులు, ఫోటోగ్రఫీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజు గుండాల మండలం నూనె గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయ అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు జరిగిన నిర్మాణ పనులకు డబ్బులు లబ్ధిదారుల అకౌంట్ లలో పడ్డాయా, ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని ఎంపీడీఓని, ఏ ఈ హౌసింగ్ ని అడగడం జరిగింది. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్షల అకౌంట్లో జమ చేయడంజరుగుతుందన్నారు. లబ్ధిదారులు అందరూ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి అని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల కొరత లేదు.. రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల పంపిణీ చేయాలి

### :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల పంపిణీ ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మంగళవారం రోజు గుండాల గ్రామం లో మన గ్రోమోర్ ఫెర్టిలైజర్, సీడ్స్ షాప్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఫెర్టిలైజర్ షాప్ లైసెన్స్ ఉందా లేదా అని చెక్ చేయడం జరిగింది.షాప్ లో అమ్ముతున్న ఎరువులు, విత్తనాల కంపెనీ రకాలను చెక్ చేశారు.రైతులకి కల్తీ, నాసిరకం విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అమ్మిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పని సరిగా రైతులకు రశీదులను ఇవ్వాలని అన్నారు. షాప్‌లో అమ్ముతున్న సర్టిఫైడ్, నాన్ సర్టిఫైడ్ విత్తనాలను కలెక్టర్ తనిఖీ చేశారు. రైతులకు ఏమైన సందేహాలు ఉంటే అగ్రికల్చర్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకోవాలన్నారు.సర్టిఫైడ్ చేసిన విత్తనాలు తనిఖీ చేశారు.నాన్ సర్టిఫైడ్ విత్తనాలు వాడ కూడదని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది "ఫోటో"

### ఎం.జె.ఏఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి.సుజాఉద్దీన్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని స్థానిక గెస్ట్ హౌస్ నందు కమిటీ జిల్లా అధ్యక్షుడు సుజాఉద్దీన్ అధ్యక్షతన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుజావుద్దీన్ మాట్లాడుతూ మనం చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటో చెబుతుందని ఫోటో అనేది జీవిత సత్యాలను కళ్ళకు కడుతుందని, ఒక్క ఫోటో అందరిలో చలనం తెస్తుందని అన్నారు.కరిగేకాలంలో చెదరని మధురస్మృతులకు ప్రతిబింబాలు ఫొటోలు అని.ప్రతి ముఖ్య సన్నివే శాన్ని కెమెరాలో బంధించి,జీవతకాలం వాటిని పదిలంగా దాచుకుని, అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ తనివితీరా వీక్షించు కునే అవకాశాన్ని తీపిగుర్తులను ఇచ్చేది ఫోటో గ్రఫీ అని అన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫోటోగ్రాఫర్లుగా కొనసాగుతున్న,కృపా నగరం ఫణిందర్,యామల అప్పల్ రెడ్డి, వల్లంశెట్టి సతీష్,ఎండి.అప్జల్, జోగు సతీష్,లను శాలువా మెమెంటుతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శేక్.హమీద్ పాష,గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, ఉపాధ్యక్షుడు మత్యాస్, కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి షానూర్ బాబా, సహాయ కార్యదర్శి రషీద్, సభ్యులు ఫసిఉద్దీన్, కల్బ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శం

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

తొర్రూరు, ఆగస్ట్ 19 వాయిస్ టుడే : దేశంలో కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గుర్తూరు గ్రామంలో పెరుమాండ్ల పిచ్చమ్మ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమర జీవీ కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాదం, పిచ్చమ్మ జీవితాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆనాడు మానుకోట ప్రాంతంలో భూస్వామ్య గుండాలు సాగించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ జగన్నాధం సాగించిన పోరాటలను ఓరవలేని భూస్వాములు అతివాద , నక్సలైట్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. జగన్నాధంకు అండగా నిలిచినా కామ్రేడ్ పిచ్చమ్మ చనిపోయే వరకు ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారు. నేటి ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 75 సంవత్సరాలగా పాలించిన పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు ఎప్పటికైనా పేద బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులేఅని రాష్ట్రంలో గాని దేశంలో గాని , కమ్యూనిజమే అజేయమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాఖుబ్, సోమిరెడ్డి మార్క, సాంబయ్య, ఉమ్మగాని యాకయ , గుడ్డేటి సాయి మల్లు,కొత్త వెంకట్రెడ్డి, జమ్ముల శీను, గజ్జి రామ్మూర్తి, యాకన్న, సారయ్య, సత్యం, బొల్లం మమత, దొమ్మాటి సోమయ్య, క్రాంతి, ప్రమీల, యాకయ్య వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు, తిలక్ బాబు, లెనిన్ బాబు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టా పొందిన వేముల రమేష్

హనుమకొండ, వాయిస్ టుడే: ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో పి.హెచ్.డి పూర్తి చేసిన వేముల రమేష్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టా పొందారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పి.హెచ్.డి పూర్తి చేసిన వేముల రమేష్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ లు పి.హెచ్.డి పట్టా అందించారు. అనంతరం వేముల రమేష్ మాట్లాడుతూ తాను ఈ పట్టా అందుకునేందుకు సహకరించిన గైడ్ డాక్టర్ జి.శ్రీనివాస్ రావు, తనకు సపోర్ట్ గా నిలిచిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## తొర్రూర్ ఆర్ టిసి డిపో నుండి విహార యాత్రలకు వెళ్లే ప్రయాణికులకు బంఫర్ ఆఫర్

### తొర్రూర్ డిఎం పద్మావతి



తొర్రూర్ వాయిస్ టూడే (ఆగష్టు 19): తొర్రూర్ పట్టణ,పరిసర ప్రాంత భక్త మహాశేయుల కు తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తొర్రూర్ డిపో వారి గొప్ప శుభ వార్త,తొర్రూర్ డిపో నుండి తొర్రూర్-వైజాగ్ యాత్ర స్పెషల్ ను గురించి,సూపర్ లగ్జరీ-36 సీట్ లు బస్ ది. 21-ఆగష్టు-25 రోజు రాత్రి 9 గంటల కు బయలు దేరి.శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవ స్థానం అన్నవరం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ ఆలయం,సింహాచలం RK బీచ్ సామర్ల కోట పిఠాపురం 12 వ శక్తి పీఠం విజయవాడ కనక దుర్గ గుడి ఉండవల్లి గుహలు,శ్రీ పరిటాల హనుమాన్ ఆలయం,శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవ స్థానం (పెనుగంచిప్రోలు) లను దర్శించు కొని తిరిగి,ది.24-ఆగష్టు-25 రోజు మధ్యాహ్నం.1 గంట కు తొర్రూర్ కు వచ్చే విధంగా ప్రత్యేక యాత్ర ను చేయడం జరిగినది. ఇట్టి యాత్రకు పెద్దల కు రూ.2,500 లుగా, పిల్లలకు రూ.1300 లుగా నిర్ణ యించడం జరిగినది.కావున ఇట్టి యాత్రకు రావాలనుకునేవారు. 7032182456, 8074474984, 9959226053సంప్రదించ గలరు.



## రోడ్డెక్కిన రైతన్న, పట్టించుకోని పాలకులు, మొద్దు నిద్రలో అధికారులు

### వందల సంఖ్యలో క్యూ కడుతున్న రైతులు కొద్ది మందికే అందుతుండడంతో ఆందోళన

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేపట్టిన అన్నదాతలు

నర్సింహులపేట (వాయిస్ టుడే ప్రతినిధి): మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. ఆరుగాలం కష్టం చేసి అప్పుచేసి వరి నాట్లు వేస్తే నెల రోజులనుండి యూరియాను అరకొరగా పంపిణీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని రైతు సంఘం నేత గునిగంటి మోహన్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ%శీ%,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడం లేదని అన్నారు. మండలంలోని మిగతా ఫర్టిలైజర్ షాపులకి వచ్చిన యూరియాను షాపు యజమానులు వారి ఇష్టారీతిగా యూరియా బస్తా కి బలవంతంగా రసాయన పురుగుమందులను అంటగడుతూ అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని దీనిని అరికట్టాల్సిన సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. మాది రైతు ప్రభుత్వం అని ప్రజల కష్టాలు తీరుస్తామన్న పాలకులు పట్టించుకోకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తక్షణమే స్పందించి యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మందుల యాకుబ్, పోలెపాక వెంకన్న వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల జులై నెల పారితోషికం విడుదల చేయాలి

### సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెంచిన పారితోషికాన్ని అమలుచేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

### సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 19: ఆశ వర్కర్ల జులై నెల ఇన్సెంటివ్ విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై నెల పెండింగ్ ఇన్సెంటివ్ విడుదల చేయాలని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో గల పిపి యూనిట్ ముందు ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు అనంతరం మెడికల్ ఆఫీసర్ రిషిత కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాలేదనీ,పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేశం వ్యక్తం చేశారు. గతంలో ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు 30వ తేదీలోపు చెల్లించేవారనీ,కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు పారితోషికాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదనీ ఆరోపించారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందనీ అన్నారు. జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని,ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం పద్దెనిమిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెంచిన పదిహేను వందల ఇన్సెంటివ్ కలిపి జూలై నెల పారితోషికం వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ టౌన్ అధ్యక్షురాలు గంగ లత దేవి సుశీల లలిత ప్రశాంతి భాగ్య శిరీష నాగమణి ప్రమీల శారద సుజాత రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సాండ్ బజార్‌తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం

**లబ్ధిదారులకు తక్కువ ధరలో సాండ్ బజార్‌లో ఇసుక లభ్యం**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది**

**ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



హనుమకొండ, వాయిస్ టుడే: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకుసాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్ లైన్ లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్ లైన్ లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-19 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య పెద్దపెల్లి జిల్లా నాయకులు మద్ది సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన సుమారు రెండు వందల మంది గ్రామస్తులు పాల్గొని వారి సమస్యలు డాక్టర్లకు తెలియజేశారు తదుపరి వారి సమస్యల పట్ల ఉన్న వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి మందులు ఉచితంగా అందజేశారు. అలాగే గత నెల రోజుల క్రితం రోడ్ ప్రమాదం జరిగి మెడికల్ క్యాంపు కు రాలేని స్థితిలో ఉండి మంచానికే పరిమితం అయిన కొత్తూరి రాజయ్య ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వారికి అవసరం అయ్యే ఫిజియోథెరపీ కి జరిగే ఖర్చులు మొత్తం తెలంగాణ జాగృతి పక్షాన మద్ది సాయి కిషోర్ గౌడ్ బాధ్యత వహించి వారికి అండగా ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య పెద్దపెల్లి జిల్లా నాయకులు మద్ది సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ఆదర్శ హాస్పిటల్ సహకారంతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం కి సహకరించిన ఐతరాజుపల్లి గ్రామస్తులకు, యువకులకు, ఆదర్శ హాస్పిటల్ వైద్య బృందానికి తెలంగాణ జాగృతి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యం ఒక సంవత్సరం పాటు జనరల్ మెడిసిన్ ఒపి ఉచితంగా అందజేస్తానని అలాగే అన్ని రక్త పరీక్షలలో ఇరవై శాతం రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చారు వారికి మా గ్రామం పక్షాన తెలంగాణ జాగృతి పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు కందెం సురేష్, తోట హరీష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేష్, తెలంగాణ జాగృతి పెద్దపెల్లి జిల్లా నాయకులు బొగ్గుల సాయికృష్ణ, మున్నా, సునీల్, కుమార్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 21న జరిగే బిఆర్ఎస్ విస్తృత సమావేశం జయప్రదం చేయండి

### అకోజు సునీల్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 19 (వాయిస్ టు డే): ఈనెల 21న భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్ లో జరిగే భద్రాచలం మండల టిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నియోజవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మానే రామకృష్ణ , తాంద్ర వెంకటరమణ తదితర నాయకులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్ , మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ,బసిబోయిన మోహన్ రావు,పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్,రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి ఉన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 19 : వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు. సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

### త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ



గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

### రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సు్ను వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

### మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు్ను సింగరేణి దక్కించుకోవడం విశేషం.



## ఆశా వర్కర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలి

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాలేదని, నేటికీ పారితోషికాలు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆశా వర్కర్లు తెలిపారు. ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ సూచనలమేరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు తాము పనిచేస్తున్న ఆరోగ్యకేంద్రాల వద్ద నిరసన వ్యక్తంచేసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను వైద్యులకు అందజేశారు. కాజీపేట మండలంలోని కడిపికొండ పి.హెచ్.సీ వద్ద ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి వాణి ఆధ్వర్యంలో ఆశాలు నిరసన వ్యక్తంచేసి స్థానిక మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ గతంలో ఉన్న అధికారులు ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల 30వ తేదీ లోపు చెల్లించేవారు కానీ ఇప్పుడు ఆశా వర్కర్ల పారితోషికాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. కావున జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని.. భవిష్యత్తులో ఈ విధంగా ఆలస్యం జరగకుండా ప్రతి నెల 30వ తేదీ లోపు చెల్లించాలని, ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు అశా వర్వర్లు నిరవధిక సమ్మె చేశారని, సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు, ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని వాణి తెలిపారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చారు అని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్లామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. అయినా పై సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని, తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో శివాని, సునీత, కనకతార, రజిత, స్వప్న, రమ, రాజేశ్వరి, అరుణ, స్వరూప పాల్గొన్నారు.




## పి ఆర్ టి యు పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి ఆగస్టు 19( వాయిస్ టుడే): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములపల్లి నందు సిపిఎస్ అంతం పి ఆర్ టి యు పంతం అనే నినాదంతో సెప్టెంబర్ 1 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టబోయే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి భూక్య లక్ష్మణ్ నాయక్ వేములపల్లి ప్రధానోపాధ్యాయులు రమేష్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలంలోని మండల ,జిల్లా ,రాష్ట్ర బాధ్యులు ప్రాథమిక సభ్యులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ,ఉద్యోగ మిత్రులందరూ సంఘాలకు,రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేసి ఈ సి పి ఎస్ అనే పెనుభూతాన్ని తరిమికొట్టాలని కోరడం జరిగింది. వేములపల్లి మండల శాఖ అధ్యక్షులు వంగాల ప్రభాకర్ రెడ్డి నాతాల శ్రీనివాస్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సాయి నిఖిల్ జన్మదిన సందర్భంగా వికలాంగులకు అన్నదానం

### అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న : సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-19వాయిస్ టుడే : అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు, సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని మానసిక పునరావాస వికలాంగుల కేంద్రం లో కందుకూరి పద్మ ప్రకాష్ రావు పెద్దన్న , దంపతుల పెద్ద కుమారుడు సాయి నిఖిల్ యు.ఎస్.ఎ పుట్టినరోజు సందర్భం గా మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐ సుబ్బారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ అయిల రమేష్ , ఓదెల శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య , బిరుదు కృష్ణ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజులకు సంబంధించి వికలాంగుల మధ్యలో వేడుకలుజరుపుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ , కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్, దేశెట్టి రమేశ్, వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

